# కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడుతాం



కోల్‌సిటీ : గాంధీనగర్‌లో కోరుకంటి చందర్‌కు మద్దతు ప్రకటిస్తున్న మహిళలు



గోదావరిఖని టౌన్ : ప్రచారం చేస్తున్న నాయకులు

- ఓట్ల కోసమే అమలు కానీ హామీలు
- 60 ఏళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం
- గని కార్మికులపై కేసీఆర్‌కు ఎనలేని ప్రేమ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 18 : కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మితే గోస పడుతామని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బస్తీ నిద్రలో భాగంగా మంగళవారం రాత్రి కోరుకంటి చందర్ కాలని అయ్యప్ప స్వామి ఆలయంలో నిద్ర చేశారు. బుధవారం తెల్లవారుజామునే వకీలుపల్లి గని,ఓసీపీ-3 ప్రాజెక్టులోని అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం కార్మికులను కలుసుకొని మాట్లాడారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇస్తూ ఆగం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కేసీఆర్‌తో కలిసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేశానని గుర్తు చేశారు. ఆ సమయంలో 125 కేసుల తోపాటు 45రోజులు జైలు జీవితం గడిపానని తెలిపారు. నిస్వార్థంగా ప్రజల కోసమే ప్రజల మధ్య ఉంటూ మీ తమ్ముణ్నిగా, మీ ఇంటి సభ్యుడిగా, మీలో ఒక్కడిగా, మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకున్నాని మరోసారి అవకాశమిస్తే మరింత అండగా ఉంటానని చెప్పారు.

**పేద జీవితాల వెలుగు నింపేలా కేసీఆర్ మ్యానిఫెస్టో**

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా ముఖ్యమంత్రి కేసీఆర్ మ్యానిఫెస్టో ఉందన్నారు. ప్రజా అంకిత యాత్రలో భాగంగా 15,16,17,18వ డివిజన్ ప్రజలను కలిశారు. ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు

**గనులపై కోరుకంటికి కార్మికుల బ్రహ్మారథం**

ప్రజా అంకిత యాత్రలో భాగంగా చందర్ ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3, వకీలుపల్లి గనిలో కార్మికులను కలుసుకున్నారు. కార్మికులు ఆయనకు బ్రహ్మరథం పట్టి అక్కున చేర్చుకున్నారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ కార్మిక హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేశాయని గుర్తు చేశారు. కార్మికుల కష్టార్జితమైన లాభాల వాటాను 16శాతం నుంచి 32 శాతం పెంచుకుని కష్టానికి ఫలితం దక్కేలా అండగా ఉన్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాల కాలంలో సమ్మెలు, నిరసనలు తెలిపితే హక్కులు అమలు కాలేదని గుర్తు చేశారు. జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య రూపంలో అమలు చేసి కార్మిక కుటుంబాల్లో కేసీఆర్ వెలుగు నింపారని తెలిపారు.

**బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు**

ప్రజా అంకితయాత్రలో భాగంగా కాలనీకి వచ్చిన సందర్భంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలస వచ్చారు. బీజేపీ మాజీ కౌన్సిలర్, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50మందికి పైగా బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 15వ డివిజన్ నాయకుడు బెల్లం సమ్మయ్యనాయక్ బీఆర్ఎస్‌లో చేరగా వీరందరికి చందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షతన వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కార్పొరేటర్లు సాగంటి శంకర్, బాదె అంజలి,మందల కిషన్ రెడ్డి, తాళ్ల అమృత రాజయ్య, గుర్తింపు సంఘం డివిజన్ ఉపాధ్యాక్షుడు ఐలి శ్రీనివాస్, కాలనీ పార్టీ ఇన్‌చార్జి గుంపుల ఓదెలు యాదవ్, ఎరవెల్లి గోపాల్ రావు, కుమార్‌నాయక్, పులి రాకేష్, దశరథమ్‌గౌడ్, సారయ్యనాయక్, కటకం సతీశ్, గూడెల్లి రాంచందర్, దాసరి బాలరాజు, ముద్దసాని సంధ్యారెడ్డి, యాంసాని ఓదేలు, మోహన్,రవి, నల్ల మధుకర్‌రెడ్డి, కందుల అనిల్, ముస్కే శ్రీనివాస్, మొక్కర మొగిలి, రౌతు రమేశ్, రాజేశ్ నాయక్, పరకాల ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

**అభివృద్ధి చేశాడు... ఓటేద్దాం...**

కోల్‌సిటీ, అక్టోబర్ 18: ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాలుగేళ్లలో రామగుండం నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశాడని ఓటు వేసి మళ్లీ గెలిపించుకుందామని నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను అన్నారు. స్థానిక 40వ డివిజన్ గోదావరిఖని గాంధీనగర్‌లో బుధవారం గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో అంశాలతో పాటు రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యే చందర్ హయాంలో జరిగిన అభివృద్ధికి సంబంధించి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. నిరుపేద ముస్లిం మహిళలకు షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్‌తోపాటు ఖబరస్థాన్, మసీదుల అభివృద్ధికి పాటు పడుతున్న ఎమ్మెల్యేకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## కాళేశ్వరంతో గంగపుత్రుల జీవితాల్లో వెలుగులు

గోదావరిఖని, అక్టోబర్ 18: రాష్ట్రంలో కులవృత్తులకు ప్రాధాన్యత కల్పిస్తున్నది సీఎం కేసీఆరేనని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గోదావరి నిండుకుండలాగా మారి మత్స్య సంపద పెరిగి గంగపుత్రుల జీవితాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. గోదావరిఖని పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో బెస్త కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. సముద్రంలో కలుస్తున్న నీటిని ఒడిసిపట్టి సీఎం కేసీఆర్ ఎంతో గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని, ఎండిపోతున్న గోదావరిని నిండుకుండలా మార్చారని కొనియాడారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి కేసీఆర్ రుణం తీర్చుకోవాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉంటామని బెస్త కులస్తులు తీర్మానం చేశారు. సంఘం నాయకులు రాసకట్ల సాంబ మూర్తి, బంగారి రాజయ్య, జీదుల సురేశ్, చింతల రవీందర్, అర్కుటి మల్లయ్య, అముగుల సదానందం, రామకృష్ణ, కిరణ్, సారంగపాణి, అర్కుటి తిరుపతి ఎల్లయ్య, శంకర్, రవీందర్, లక్ష్మీ, సుజాత, స్వప్న పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ను నమ్మొద్దు**

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 18: కాంగ్రెస్ నమ్మి మోస పోవద్దని 41వ డివిజన్ బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్ గాదం విజయ తెలిపారు. డివిజన్‌లో సింగరేణి కార్మిక క్వార్టర్లలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు గాదం నందు, సాజీద, సరిత, ఇంద్ర, అంజలి, అంజమ్మ, కోమల, లక్ష్మి, పోశమ్మ పాల్గొన్నారు.

పాలకుర్తి, అక్టోబర్18: పాలకుర్తి మండలం వేంనూర్, కుక్కలగూడూర్, బసంత్‌నగర్‌లో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశాలు నిర్వహించారు. పార్టీ అభ్యర్థి కోరుకంటిచందర్‌ను భారీ మెజార్టీతో గెలపించాలని బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి కోరారు. గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 40రోజులు కష్టపడి ఇంటింటికీ వెళ్లాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలని తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంజపురి నవీన్‌కుమార్, సర్పంచ్‌లు కోల లత,గొంద్రచందర్, కట్టేకోల వేణుగోపాల్‌రావు, కో ఆప్షన్ సర్వర్‌పాష, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో భరోసా



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో దళిత, బహుజనులకు భరోసా ఇచ్చేలా ఉందని దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి పేర్కొంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. బస్టాండ్ కాలనీలోని శ్రీ మలయాళ ఆశ్రమంలో దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా కేసీఆర్‌ను మూడోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిలకు ప్రసాద్, కడమండ్ల శ్రీహరి, మాతంగి శివరాజ్, కోదాటి వినోద్, రొడ్డ సంపత్, రాసపల్లి రాంబాబు, గుర్రం అవినాష్, కనుకుంట్ల రమేష్, మామిడిపల్లి శ్రీనివాస్, కొండపాక రమాకాంత్, జనంపల్లి మహేందర్, మిట్టపల్లి అశోక్, కాసిపేట సదానందం, రాయమల్లు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాలు

గోదావరిఖని టౌన్, అక్టోబర్-18: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. డీఐఈవో కల్పన హాజరయ్యారు. ప్రిన్సిపాల్ మాధవి, విద్యార్థినులు, అధ్యాపకులు బతుకమ్మలను ఒక చోట చేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో కళాశాల అద్యపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు ఊరట

- లాభాల వాటాకు లైన్ క్లియర్
- ఈనెల 21న చెల్లింపునకు సంస్థ నిర్ణయం

గోదావరిఖని/రామగిరి, అక్టోబర్ 18 ఎన్నికల కోడ్‌తో ఆగిపోయిన లాభాల వాటా విషయంలో సందిగ్ధంలో ఉన్న సింగరేణి కార్మికులకు ఊరట లభించింది. ఈనెల 21న 32 శాతం లాభాల వాటాతోపాటు దసరా పండుగ అడ్వాన్స్‌లను కూడా చెల్లించనున్నట్లు సింగరేణి యాజమాన్యం బుధవారం ప్రకటించింది. దీనితో కార్మిక కుటుంబాల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతున్నది. కాగా, సింగరేణి ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో కార్మికులకు 32 శాతం లాభాల వాటాను యాజమాన్యం ప్రకటించింది. ఆ మొత్తాన్ని దసరా పండుగకు ముందే కార్మికుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించింది. ఇంతలోనే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో యాజమాన్యం నిలిపివేసింది. దీనితో కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. ఎన్నికల కోడ్‌కు ముందే ఉత్తర్వులు జారీ చేసినందున లాభాల వాటా, దసరా అడ్వాన్స్‌లను చెల్లించాలని కార్మిక వర్గం డిమాండ్ చేసింది. దీనితో టీబీజీకేఎస్‌తోపాటు కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకు వచ్చారు. గనులపై నిరసనలు చేపట్టి మెమోరాండంలు సమర్పించారు. దీనితో యాజమాన్యం స్పందించి ఎన్నికల కమిషన్‌తో చర్చలు జరిపి సలహాలు తీసుకుంది. ఎన్నికల కోడ్ అడ్డంకి రాదని చెప్పడంతో ఈనెల 21న కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని యాజమాన్యం పర్సనల్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీనితో కార్మిక కుటుంబాల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.

**జాతీయ సంఘాల ఆరోపణలు అర్థరహితం**

లాభాల వాటా దసరా అడ్వాన్స్ చెల్లింపునకు సంబంధించి జాతీయ కార్మిక సంఘాలు రాజకీయం చేయాలని చూస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగానే సింగరేణి యాజమాన్యం చెల్లింపులను నిలిపివేసింది. జాతీయ కార్మిక సంఘాలకు తెలిసినప్పటికీ వాటిని రాజకీయం చేయడం ద్వారా లబ్ధి పొందాలని చూసాయి. కార్మికులకు ప్రయోజనం కలిగేలా వారికి సకాలంలో చెల్లింపులు చేసేలా చర్యలు చేపట్టాలి కానీ జాతీయ సంఘాలు రాజకీయం చేయడం జరిగింది. ఈనెలలో కోలిండియాలో మూడో తేదిన చెల్లించాల్సిన వేతనాలను చెల్లించని క్రమంలో అక్కడ ఎందుకు సమ్మె చేయలేదిన జాతీయ సంఘాలను అడుగుతున్నాం. సింగరేణిలో ఏదో రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తే కార్మికులు ఊరుకోరు. దసరాకు ముందుగానే చెల్లింపులు జరిగేలా టీబీజీకేఎస్ కృషి చేస్తుంది.

**- మిర్యాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ ప్రధానకార్యదర్శి**

## బ్రిలియంట్ స్కూల్‌కు నోటీసులు

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 18: మార్కండేయ కాలనీలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బ్రిలియంట్ స్కూల్‌కు బుధవారం ఎంఈవో నోటీసులు అందజేశారు. వరంగల్ ఆర్జేడీ కే సత్యనారాయణరెడ్డి, డీఈఓ మాధవి ఉత్వర్వుల మేరకు ఎంఈఓ పాఠశాల గోడకు నోటీసు అంటించారు. ఈ పాఠశాలకు అనుమతులు రద్దు చేశామని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థులను ఇతర పాఠశాలలో చేర్పించాలని విద్యాశాఖ నోటీసులో పేర్కొంది.

## తెలంగాణ ప్రాజెక్టును సందర్శించిన ఎన్టీపీసీ ఈడీ

జ్యోతినగర్, అక్టోబర్ 18: రామగుండం ఎన్టీపీసీలోని 1600మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌ను ఎన్టీపీసీ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఇటీవల ఎంపికైన ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ (ఈడీ-సీఎండీ) షణ్ముఖ సుందరం బుధవారం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులోని 800 మెగావాట్ల యూనిట్ 1లో ఇటీవలనే విద్యుదుత్పత్తి నమోదుతో జాతికి అంకితం చేయగా విద్యుదుత్పత్తిని పరిశీలించిన ఈడీ యూనిట్ 2 విద్యుదుత్పత్తి పనులను పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులతో ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. ఈడీ వెంట ఇక్కడి ఎన్టీపీసీ సీజీఎం కేథర్ రంజన్‌పాండు, జనరల్ మేనేజర్లు, ఉన్నతాధికారులు ఉన్నారు.

## సంహితకు నాట్య రత్న అవార్డు

కోల్‌సిటీ, అక్టోబర్ 18: అతి చిన్న వయసులోనే ఇప్పటివరకు 750 వరకు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చినందుకు గానూ చిన్నారి పుప్పాల సంహితను జాతీయ నాట్యరత్న అవార్డు వరించింది. బహుజన సాహిత్య అకాడమీ ఢిల్లీలో ఈ పురస్కారాన్ని అందించింది. సింగరేణి కార్మికుడు రవీంద్రనాథ్-లత దంపతుల కుమార్తె సంహిత కళా రంగంలో ప్రతిభ చూపుతున్నది. సంహిత ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ ప్రాంతాలలో దాదాపు 750 కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చింది.